స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాల్లో జరిగిన కార్యక్రమాల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలను ఎగురవేసి వందనం చేశారు. దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. పలు ప్రాంతాల్లో తిరంగ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగఫలమే భారత స్వాతంత్య్రం అన్నారు. స్వాతంత్య్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ దేశ కీర్తిపతాకాన్ని ప్రపంచ వేదికపై నిలపాలని ఆకాంక్షించారు.

– కుత్బుల్లాపూర్

ఎందరో మహానుభావుల త్యాగఫలం..

భారత స్వాతంత్య్రం

- ఘనంగా ఇండిపెండెన్స్ డే వేడుకలు
- వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం


వైఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వేడుకల్లో చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ రషీదాబేగం


దూలపల్లి గాంధీచౌక్‌లో..


వందనం చేస్తున్న మేడ్చల్ జిల్లా రవాణా అధికారి కిషన్


కొంపల్లి మున్సిపాలిటీలో చైర్మన్ శ్రీశైలంయాదవ్ తదితరులు


వెన్నెలగడ్డలో జెండా వందనంలో పాల్గొన్న స్థానికులు


జయరామ్‌నగర్‌లో..


కొంపల్లిలో..


టీవీఆర్ మోడల్ హైస్కూల్‌లో..


మాణిక్యనగర్‌లోని ఢిల్లీ వరల్డ్ స్కూల్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న అర్జున అవార్డు గ్రహీత సాయిప్రణీత్, ప్రిన్సిపాల్ గ్రీష్మాచౌదరి


కుతుబుల్లాపూర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత కూన శ్రీశైలంగౌడ్


షాపూర్‌నగర్ చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న శ్రమశక్తి అవార్డు గ్రహీత, బీఆర్ఎస్‌కేవీ నేత ముద్దాపురం మదన్‌గౌడ్


భాగ్యలక్ష్మి కాలనీ నేతాజీ హైస్కూల్‌లో వివిధ వేషధారణల్లో విద్యార్థులు


జీడిమెట్ల డివిజన్‌లో..


దేవేందర్‌నగర్‌లో జెండాను ఎగురవేసిన బీఆర్ఎస్ నాయకుడు అబీద్


కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో జాతీయ జెండాను వందనం చేస్తున్న ఉప కమిషనర్ నాగమణి, ఉద్యోగులు


గాజులరామారం చిత్తారమ్మదేవి ఆలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న బీజేపీ నేత కూన శ్రీనివాస్‌గౌడ్


జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి


సూరారంలో కట్టమైసమ్మ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యాలు


వీరాస్వామినగర్‌లో జెండాను ఎగురవేసిన వందనం చేస్తున్న బీఆర్ఎష్ నేత కె.ఎం.ప్రతాప్


చింతల్ భాగ్యరథి కళాశాలలో జాతీయ జెండాను ఎగురవేసిన ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి



నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు


కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన జీఎం శ్రీధర్‌రెడ్డి


భౌరంపేట్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి


సూరారం నార్త్‌సిటీ హైస్కూల్‌లో పోలీసులను సత్కరిస్తూ..

విధి నిర్వహణలో ఉత్తములు


ప్రశంస పత్రం అందుకుంటున్న పేట్‌బషీరాబాద్ సీఐ ప్రశాంత్ చిత్రంలో డీసీపీ శబరీష్


ప్రశంస పత్రం అందుకుంటున్న జీడిమెట్ల ఎస్సై సతీష్‌రెడ్డి

జీడిమెట్ల: ఉద్యోగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు పోలీసు ఆఫీసర్స్, సిబ్బంది మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసపత్రాలను అందుకున్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మంగళవారం కీసరలోని మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో పోలీసులకు ప్రశంస పత్రాలను అందజేశారు. కుత్బుల్లాపూర్, దుండిగల్ మండలాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది ప్రశంసపత్రాలను అందుకున్నారు. ప్రశంసాపత్రం పత్రం అందుకున్న వారిలో పేట్‌బషీరాబాద్ సీఐ ప్రశాంత్, జీడిమెట్ల ఎస్సై సతీష్‌రెడ్డి, దుండిగల్ కానిస్టేబుల్ అశోక్, బాలానగర్ స్నైల్‌టీంకు చెందిన వెంకటగిరిలు ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు.


బాలానగర్ పీసీ అశోక్


బాలానగర్ స్నైల్‌టీం పీసీ వెంకటగిరి

ఘనంగా అటవీ శిక్షణ అధికారుల పెరేడ్

సుభాష్‌గర్: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దూలపల్లిలోని తెలంగాణ అటవీ అకాడమీలో మంగళవారం అటవీ శిక్షణ అధికారుల పెరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అటవీ ప్రధాన ముఖ్య సంరక్షణాధికారి, సహజ వనరుల యాజమాన్య సంస్థ డైరెక్టర్ జనరల్, లోకేష్ జైస్వాల్ ముఖ్యఅతిథిగా హాజరూ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా అకాడమీలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల, ఉత్తమ సేవలందించిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ ప్రధాన ముఖ్య సంరక్షణ అధికారిగా పని చేసిన కేవీఎస్ బాబు స్మారకార్థం ఆయన సతీమణి పణిప్రసూనాంబ ప్రతి సంవత్సరం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అటవీ సంరక్షణ అధికారులకు అందజేస్తున్న కేవీఎస్ బాబు స్మారక స్వర్ణ పతకం, రూ.10వేల నగదు పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్రం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ రేంజ్ అటవీ క్షేత్రాధికారి పూర్ణచందర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మన్యం జిల్లా సాలూరు రేంజ్ అటవీ సంరక్షణ అధికారి కె.రామారావులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఇంచార్జ్ సంచాలకులు ప్రవీణ, అధికారులు గంగా రెడ్డి, ఆంజనేయులు, రామమోహన్, నాగిని బాను, సంగీత, రామకృష్ణ, శ్రీనివాస్ , ఇతర అధికారులు వంశీకృష్ణ, సుభాష్ చంద్ర యాదవ్, సునీత, శివ జ్యోతి, రామ్ మోహన్, ఖాదర్ వలీ, ఉమారాణి, ప్రవీణ్ కుమార్, శిక్షణ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


సిర్పూర్ రేంజ్ అటవీ అధికారి పూర్ణచందర్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న లోకేష్ జైస్వాల్

మంత్రి మల్లారెడ్డికి విజనరీ మ్యాన్ అవార్డు

సుభాష్‌నగర్: కార్మికశాఖ మంత్రి సీహెచ్ మల్లారెడ్డికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ వైద్యవిద్యా దార్శనికుడిగా గుర్తిపునిస్తూ విజనరీ మ్యాన్ అవార్డును ఇచ్చిన నేపథ్యంలో మంగళవారం సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీ ఆవరణలో డైరెక్టర్లు భద్రారెడ్డి, ప్రీతీరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు... కష్టపడితే ఏది సాధ్యం కాదని, దానికి తనకు వచ్చిన అవార్డే సాక్ష్యమన్నారు. తాను పాలు, పూలు అమ్మి నేడు పలు ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలను స్థాపించే స్థాయికి ఎదిగానన్నారు. ఇదంతా తన స్వయం కృషి ఫలితమేనని పేర్కొన్నారు. తమ కళాశాలల్లో చేరే విద్యార్థులను ప్రచంచస్థాయి మెడికోలు, ఇంజినీర్లను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ విశ్వేశ్వర శాస్త్రి, వైస్‌డీన్ డాక్టర్ టి.కె.రాజశ్రీ, ఎకాడమిక్ డీన్ డాక్టర్ ఎమ్.మణి, చీఫ్ మెడికల్ సూరిండెంట్ డాక్టర్ సి.సిద్ధప్పగౌరవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యమంలో పనిచేసిన మాకు న్యాయం చేయాలి

రంగారెడ్డినగర్: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన తమకు న్యాయం చేయాలని ఆదివారం కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తాలో ఉద్యమకారులు దీక్ష చేపట్టారు. ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌కు వినతి పత్రం అందజేసిన అనంతరం దీక్షలో కూర్చున్న ఉద్యమకారులు లక్ష్మణ్‌గౌడ్, ఫయాజుద్దీన్, రషీద్, మహబూబ్, రాములుగౌడ్, అన్సర్, శ్రీధర్‌గౌడ్, నర్సింగ్‌లు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ కోసం కేసీఆర్ చేపట్టిన ఉద్యమంలో పాలుపంచుకునేందుకు తమ ఉద్యోగాలను వదులుకున్నామన్నారు. అప్పట్లో తమను పిచ్చివారిగా చిత్రీకరించేవారన్నారు. వాటన్నింటిని భరించి ఉద్యమబాట పట్టిన తమకు ప్రత్యేక రాష్ట్రంలో తీరని అన్యాయం జరిగిందని వాపోయారు. ఉద్యోగాలు చేద్దామని వయస్సు మించిపోవడంతో దొరకడం లేదని.. వ్యాపారం చేద్దామన్నా తమవద్ద అంత డబ్బు లేదన్నారు. దీంతో కుటుంబాలను పోషించేందుకు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు.

వ్యక్తి అదృశ్యం

నిజాంపేట్: మతిస్థిమితం సరిగా లేని ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాచుపల్లిలోని వీఎన్ఆర్ కళాశాల సమీపంలోని ఉండే శ్రీనాథ్ అనారోగ్యం కారణంగా ఇంటి వద్దనే ఉంటున్నాడు. కాగా ఈనెల 12న బయటకు వెళ్లిన శ్రీనాథ్ ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు అతని మొబైల్‌కు ప్రయత్నించగా స్విచ్చాఫ్ వచ్చింది. బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వాకబు చేసినా ఫలితం లేకుండా పోయింది. శ్రీనాథ్ సోదరుడు రామ్‌దీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా శ్రీనాథ్ ఇంట్లో నుంచి రూ. లక్ష నగదు తీసుకువెళ్లాడని, గతంలో సైతం ఇదే విధంగా ఇంటి నుంచి వెళ్లి కొద్ది రోజుల తరువాత వచ్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

డ్రైనేజీ సమస్యపై బీజేపీ నిరసన

సుభాష్‌నగర్: దూలపల్లి ప్రధాన రోడ్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద గత కొంతకాలంగా రోడ్డుపై డ్రైనేజీ పొడుతుండడంతో మంగళవారం కొంపల్లి మున్సిపల్ బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం యాదవ్ రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పడం హాస్యాపదంగా వారు ఆరోపించారు. అధికారులకు సమస్యను పరిష్కరించడం చేతకాకుంటే తామే పరిష్కరిస్తామన్నారు. బురుగుబావి అశోక్, అల్విన్ నరసింహ, చింతల సత్యనారాయణ, గుర్రాల రమేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్: ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ అన్నారు. మంగళవారం కొంపల్లి మున్సిపాలిటీ 5వ వార్డులో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగిన శిబిరంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకోగా ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సన్న కవిత, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.